


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
మార్చి 23, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**ప్రతి రైతు ఆదాయం పెరిగి కారు కొనుగోలు చేసే స్థాయికి చేరాలి: సీఎం రేవంత్**

**పంట మార్పిడి, ఆయిల్‌పామ్ సాగుపై ప్రత్యేక దృష్టి**

**రైతుభరోసా నిధుల విడుదలతో ఉపశమనం.. సిద్దిపేటలో అభివృద్ధి పనులకు శ్రీకారం**



సిద్దిపేట : సిద్దిపేట జిల్లాలో నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమంపై కీలక వ్యాఖ్యలు చేశారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. "ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం నిలవదు" అన్న భావనతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ రైతుల సంక్షేమంలో ఎక్కడా వెనుకంజ వేయబోమని స్పష్టం చేశారు. రైతులను ఆర్థికంగా బలపరిచేందుకు రైతుభరోసా పథకం కింద భారీ స్థాయిలో నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. తొలి విడతలో విడుదల చేసిన నిధులు త్వరలోనే రైతుల ఖాతాల్లో జమ అవుతాయని వెల్లడించారు. మొత్తం 1.50 కోట్ల ఎకరాలకు సాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

వ్యవసాయం లాభదాయకంగా మారాలంటే పంటల వైవిధ్యం

(మిగతా 2వ పేజీలో)



## కార్యకర్తలే పార్టీకి బలం :మహేశ్‌కుమార్‌గౌడ్

**కాంగ్రెస్ పార్టీ శాశ్వతమని వ్యాఖ్య**

**వచ్చే ఎన్నికల్లో వంద సీట్లు గెలుస్తామన్న ధీమా**

**బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం కష్టమని వ్యాఖ్య**

**సభలో కార్యకర్తలపై ఎంపీ చామల ఆగ్రహం**

యాదాద్రి : యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తుపై ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి కానీ పార్టీ శాశ్వతమని, కార్యకర్తలే పార్టీకి అసలు బలం అని స్పష్టం చేశారు. కార్యకర్తలు లేకుంటే పార్టీలు, ప్రభుత్వాలు నిలవవని పేర్కొన్నారు. డీసీసీ కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేసిన అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అనేక త్యాగాల ఫలితంగా నిర్మితమైందని, ఇది ప్రజల పార్టీ అని అన్నారు. పార్టీ కోసం కష్టపడితే ఫలితాలు తప్పక దక్కుతాయని కార్యకర్తలకు

(మిగతా 2వ పేజీలో)



## అవగాహనలేమితో సీఎంతో రాష్ట్ర పరువు పోతుంది: హరీశ్

**ఇక్రిశాట్‌పై సీఎం వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం**

**అంతర్జాతీయ సంస్థను అమెరికా కేంద్రంగా పేర్కొనడంపై విమర్శలు**

**ప్రాథమిక అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపణ**

**రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటోందని ఆందోళన**

**బాధ్యతాయుతంగా మాట్లాడాలని హితవు**

హైదరాబాద్ : హైదరాబాద్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. పటాన్‌చెరులో ఉన్న అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ ఇక్రిశాట్‌ను అమెరికా సంస్థగా పేర్కొనడం సీఎం అవగాహనలేమికి నిదర్శనమని విమర్శించారు. సిద్దిపేట జిల్లా పర్యటనలో సీఎం చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ హరీశ్‌రావు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇక్రిశాట్ ఏ ఒక్క దేశానికి చెందినది కాదని, ఇది సీజీఐఏఆర్ వ్యవస్థలో భాగమైన స్వతంత్ర అంతర్జాతీయ పరిశోధనా సంస్థ అని ఆయన స్పష్టం చేశారు. ఈ సంస్థ ఏర్పాటులో ఎఫ్ఏఓ, యూఎన్డీపీ, వరల్డ్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ సంస్థలు కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. ఫోర్డ్, రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్లు, భారత ప్రభుత్వం మరియు పలు దేశాల సహకారంతో

(మిగతా 2వ పేజీలో)

# ఇజ్రాయెల్ అణు కేంద్రాలపై ఇరాన్ దాడులు

**యుద్ధం మరింత ముదురుతోంది**

**అరాద్, డిమోనా నగరాలపై క్షిపణుల వర్షం**

**అణు కేంద్రాలే లక్ష్యంగా ప్రతీకార దాడులు**

**ఇజ్రాయెల్ ఎయిర్ డిఫెన్స్ విఫలం... 180 మందికి పైగా గాయాలు**

**గల్ఫ్ దేశాల్లో అమెరికా స్థావరాలపైనా దాడులు**

**హెజ్బొల్లా దాడులతో ఉత్తర ఇజ్రాయెల్‌లో ఉద్రిక్తతలు**

పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు మరింత విస్తరిస్తున్నాయి. ఇరాన్, ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాల మధ్య జరుగుతున్న దాడులుప్రతిదాడులతో పరిస్థితి రోజురోజుకు తీవ్రతరం అవుతోంది. యుద్ధం 23వ రోజుకు చేరుకున్న నేపథ్యంలో, ఇరాన్ తన ప్రతీకార దాడులను మరింత ఉధృతం చేసింది. నెగెవ్ ఎడారిలో ఉన్న ఇజ్రాయెల్ కీలక అణు పరిశోధన కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుని ఇరాన్ భారీ స్థాయిలో క్షిపణి దాడులు జరిపింది. అరాద్, డిమోనా నగరాలపై బాంబుల వర్షం కురిపిస్తూ వందల కిలోల వార్‌హెడ్లతో కూడిన బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. ఈ దాడుల్లో కనీసం 180 మందికి పైగా గాయపడగా, పలువురి

(మిగతా 2వ పేజీలో)





# నేటి నుంచి బడ్జెట్‌పై చర్చ

**శాసనసభ, మండలిలో సాధారణ చర్చ ప్రారంభం**

**25 నుంచి పద్దులపై విశ్లేషణకు శ్రీకారం**

**2 కీలక బిల్లులు ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం**

**రంజాన్ విరామం తర్వాత ఉభయ సభల పునఃప్రారంభం**

**వైద్య విధాన పరిషత్ బిల్లు సహా పలు అంశాలపై చర్చ**

హైదరాబాద్: రాష్ట్ర బడ్జెట్‌పై శాసనసభ, శాసనమండలిలో సోమవారం నుంచి సాధారణ చర్చ ప్రారంభం కానుంది. 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఈ నెల

(మిగతా 2వ పేజీలో)

# అవమానాలతో విసిగిపోయా కాంగ్రెస్‌కు గుడ్‌బై: జీవన్‌రెడ్డి

**సీఎం రేవంత్ కూడా నా పరిస్థితికి కారణమేనని ఆరోపణ**

**20 నెలలుగా మానసిక వేదనలో ఉన్నానని వ్యాఖ్య**

**ఫిరాయింపు ఎమ్మెల్యేల జోక్యంపై తీవ్ర అసంతృప్తి**

**ఈనెల 25న పార్టీకి రాజీనామా చేస్తానని స్పష్టం**

**భవిష్యత్ కార్యాచరణపై అనుచరులతో చర్చలు**



జగిత్యాల: కాంగ్రెస్ పార్టీలో కొనసాగడం ఇక సాధ్యం కాదని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి ప్రకటించారు. గత 20 నెలలుగా అవమానాలు భరిస్తూ తీవ్ర మానసిక క్షోభను అనుభవిస్తున్నానని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం తన పరిస్థితికి కారణమని ఆరోపించారు. ఈనెల 25న కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయనున్నట్లు వెల్లడించారు. ఆదివారం జగిత్యాలలో మీడియాతో మాట్లాడిన జీవన్‌రెడ్డి, పార్టీ అంతర్గత వ్యవహారాల్లో ఫిరాయింపు ఎమ్మెల్యేల జోక్యం పెరగడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పార్టీ అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఫలితంగా పార్టీ వ్యవస్థ పూర్తిగా మారిపోయిందని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డిపై గౌరవం ఉన్నప్పటికీ, తన సమస్యకు పరిష్కారం చూపడంలో విఫలమయ్యారని పేర్కొన్నారు. తన గౌరవానికి భంగం కలిగే పరిస్థితులు ఏర్పడ్డాయని, ఈ పరిస్థితుల్లో పార్టీలో కొనసాగడం అసాధ్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సమయంలో ఎమ్మెల్సీగా ఉన్నప్పటికీ, మంత్రి పదవికి అర్హత ఉన్నా తనను పక్కన పెట్టారని అన్నారు. ఈ వ్యవహారంలో కొందరు నేతల పాత్రపై కూడా ఆయన అసంతృప్తి

(మిగతా 2వ పేజీలో)




## హర్మూజ్ జలసంధిలో ఇరాన్ కొత్త మెలిక.. నౌక దాటాలంటే 16 కోట్లు కట్టాల్సిందే!

## స్వతంత్ర భారతదేశంలో అత్యధిక కాలం ప్రభుత్వాధినేతగా మోదీ రికార్డు

**ప్రభుత్వాధినేతగా 8,931 రోజులు...**

**పవన్‌కుమార్ చామ్లింగ్ రికార్డు బద్దలు**

**గుజరాత్ సీఎం నుంచి ప్రధాని దాకా నిరంతర సేవా ప్రయాణం**

**కేంద్ర మంత్రుల ప్రశంసల వెల్లువ**

**'మోదీ యుగం' దేశ రూపురేఖలు మార్చిందని వ్యాఖ్యలు**



## శిల్పారామం లో ప్రేక్షకులను అలరించిన డాక్టర్ ప్రసన్న రాణి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన...



మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో శ్రీమతి అంజనా చౌదరి ఆధ్వర్యం లో "సృజన ఉగాది సంబరాలు" రెండవ రోజు ముగింపు కార్యక్రమంలో శ్రీమతి వడలి లక్ష్మి చే వేణువు కచేరి మరియు డాక్టర్ ప్రసన్న రాణి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, కళింగ నర్తన తిల్లాన, జతిస్వరం, దేవ దేవం భజే, అలరులు కురియగా, తరంగం, బాల కనకయ్య, చక్కని తల్లికి, త్రిమాత కౌతం, నీల మేఘ శరీర, పలుకే బంగారమాయె న, పుష్పాంజలి, కృష్ణ శబ్దం మొదలైన అంశాలను మేధా, శ్రీ లాస్య, యుక్త, పూజ, హేమాన్య, కృతిక, వర్షిణి, సౌజన్య, ప్రియాంక, వేర్నికా, హర్షిత, విజయ మాధవి, సుష్మ, స్వాతి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



## అనాధ పిల్లల, వృద్ధుల ఆకలికి అండగా నిలుస్తున్న ఏకైక సంస్థ - కృష్ణ గోపాల్ సేవాసమితి

**11 సంవత్సరాలుగా నిరంతర ప్రక్రియగా అన్న ప్రసాద వితరణ.!**

**భవిష్యత్తులో మా సేవలను మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తాం- కపిల్ కుమార్ అగర్వాల్**



వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి

కృష్ణ గోపాల్ సేవాసమితి ఆధ్వర్యంలో అనాధ పాఠశాల పిల్లలకు మరియు వృద్ధాశ్రమంలో వృద్ధులకు అల్పాహార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ తమ సంస్థ దాదాపు 11 సంవత్సరాలుగా నిత్య అన్న సేవా కార్యక్రమంలో నిరంతరం పనిచేస్తున్నామని, భవిష్యత్తులో మా సేవలను మరిన్ని ప్రాంతాలకు విస్తరింప చేస్తామని తెలిపారు, దైవ ఆశీస్సులతో చేసే ఈ కార్యక్రమంలో యువత వచ్చి స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవాసమితి కోశాధికారి కృషి అగర్వాల్, సంయుక్త కార్యదర్శి మనోజ్ గుప్తా, సునీల్ ధరడే, పాకా సతీష్ యాదవ్, సురేష్ దవాలే తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన బడ్జెట్

**మందోళ్ల గూడెం ఉప సర్పంచ్**

**సూర్కంటి శ్రీధర్ రెడ్డి**



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 22 కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని అంకల గారడీయే తప్ప ఏం ఉపయోగం లేదని మందోళ్ల గూడెం ఉపసర్పంచ్ బి ఆర్ ఎస్ పార్టీ చౌటుప్పల్ మండల అధికార ప్రతినిధి సర్కంటి శ్రీధర్ రెడ్డి అన్నారు. వృద్ధులకు ఫించన్లు పెంచడానికి, కొత్తగా వితంతువు పింఛన్లు ఇవ్వడానికి, రైతులకు రైతుబంధు ఇవ్వ డానికి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వ డానికి డబ్బులు లేవంటూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు, సీఎం, మంత్రుల జల్సాలకు వేల కోట్ల ప్రజాధనాన్ని దుబారా చేస్తున్నది రేవంత్ సర్కార్! అని విమర్శించాడు 6 గ్యారంటీలను,420 హామీలను అటకెక్కించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అని అసెంబ్లీ లో సీఎం రేవంత్ రెడ్డి గారు వారి స్థాయిని మరిచి,వీధి రౌడీలా మాట్లాడుతున్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించ కుండా కాంగ్రెస్ ప్రభుత్వం మరియు పార్టీ ఎమ్మెల్యేలు ప్రజలను మోసం చేస్తున్నారు.6 గ్యారంటీ అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యింది అని అన్నారు.




## కోమటి జయరామ్ కి ఎన్టీఆర్ అభిమానుల ఆత్మీయ సన్మానం..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మియాపూర్ మయూరినగర్ డివిజన్ లో నల్లూరి పట్టాభిరామ్ , నలమటి నారాయణరావు , మండలపు రంగారావు ఆధ్వర్యంలో ఉత్తర అమెరికా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధి పదవిని చేపట్టిన శుభ సందర్భంగా కోమటి జయరామ్ కి ఎన్టీఆర్అభిమానుల ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ముఖ్య అతిథిలుగా గరికపాటి మోహన రావు , రవికుమార్ యాదవ్ , బండ్ల గణేష్ , సారంగపాణి , కిలరి మనోహర్, పుల్లారావు , అడుసుమిల్లి శ్రీనివాస్ రావు మరియు విష్ణువర్ధన్, పి. ఆనందం, ఎ రంగరాజు, వి ఈశ్వరరావు. వి సుబ్రమన్యం, వి సుబ్బరాజు, వి శ్రీనివాస,బి శేషగో రావు, తాళ్లూరి రమేష్, కె.రాజేష్, శేషయ్య, రామకృష్ణ, జె.శ్రీనివాస్, శివ ప్రసాద్,సురేష్ బాబు, బి.వాసుకేశ్వరావు, ప్రభు,దినకర్, నాగేంద్ర, భాస్కరావు, సతీష్ యాదవ్,ముఖ్య నాయకులు మరియు అభిమానులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

**ఈద్గాలో ప్రార్థనలు నిర్వహించి అలై బలై తీసుకున్న సోదరులు**





మౌలాలి, వార్త మిర్రర్ రంజాన్ పర్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. రంజాన్ పండుగ సందర్భంగా కాప్రా లో గల ఈద్గా లో రంజాన్ ప్రార్థనలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరి కొకరు ఆ లింగనం చేసుకొని రంజాన్ (ఈద్ ముబారక్) శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాప్రా ఈద్గాలో జరిగిన రంజాన్ వేడుకల్లో సూర్య దినపత్రిక సబ్ ఎడిటర్ మహమ్మద్ రావూఫ్, మహమ్మద్ జబేద్, మహమ్మద్ జహంగీర్, మహమ్మద్ అబ్బా, అబ్దుల్లా, అన్నాన్, మన్నాన్, వసీస్, కలీం, వలీమ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ బిఆర్ఎస్ నాయకులు గోగి కార్ శివ కుమార్, ప్రత్యేకంగా మౌలాలి కమాన్ వద్ద మహమ్మద్ రావూఫ్ తోపాటు ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## భగత్ సింగ్ వర్ధంతి సందర్బంగా పీజేఆర్ స్టేడియంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు





శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : భారత స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ గారి వర్ధంతి సందర్భంగా,స్టీఫెన్ వారి సన్నిహితుల ఆధ్వర్యంలో పీజేఆర్ స్టేడియంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ , పీజేఆర్ స్టేడియంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పలు మంది ప్రజలు రక్తదానం చేసి, సమాజానికి గొప్ప సేవ చేశారు.అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ముఖ్య నాయకులు వీ . జగదీశ్వర్ గౌడ్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, రఘునందన్ రెడ్డి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్.హరికృష్ణ, ఓబీసీ స్టేట్ సెక్రటరీ.రాజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కే.శంకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు.ఎమ్.ప్రీతమ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు.మౌళి, ఎన్ ఎస్ యూ ఐ శేరిలింగంపల్లి ప్రతినిధి డివిజన్ సెక్రటరీ ఎండి. అజామ్, ఐవైసీ డివిజన్ ప్రెసిడెంట్ కోడిచర్ల మహేందర్ మరియు కాంగ్రెస్ యువజన నాయకులు తదుపరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర భారతదేశంలో అత్యధిక కాలం ప్రభుత్వాధినేతగా మోదీ రికార్డు

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుదీర్ఘ రాజకీయ జీవితంలో మరో చారిత్రాత్మక మైలురాయిని అధిగమించారు. స్వతంత్ర భారతదేశంలో అత్యధిక కాలం ప్రభుత్వాధినేతగా కొనసాగిన నాయకుడిగా రికార్డు సృష్టించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం దేశ ప్రధానిగా కొనసాగుతూ ఆదివారం నాటికి మొత్తం 8,931 రోజులపాటు అధికారంలో కొనసాగింది. ఈ క్రమంలో సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్‌కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న 8,930 రోజుల రికార్డును అధిగమించారు. 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మోదీ, 2014 వరకు ఆ పదవిలో కొనసాగారు. అనంతరం దేశ ప్రధానమంత్రిగా ఎన్నికై వరుసగా మూడు పర్యాయాలు అధికారంలో కొనసాగుతున్నారు. సీఎంగా, ప్రధానిగా కలిపి ఆయన సాధించిన ఈ నిరాటంక సేవా ప్రయాణం భారత రాజకీయ చరిత్రలో అరుదైన ఘనతగా నిలిచింది. మోదీ ఈ మైలురాయిని చేరుకున్న సందర్భంగా కేంద్ర మంత్రులు, బీజేపీ నాయకులు అభినందనలు తెలిపారు. దేశం కోసం, ప్రజల కోసం ఆయన నిరంతరం శ్రమిస్తున్నారని, 24 ఏళ్లకుపైగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా



సేవలందించడం ఆయన అంకితభావానికి నిదర్శనమని హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. 'మోదీ యుగం' దేశ అభివృద్ధి దిశను మార్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. మోదీ రాజకీయ ప్రస్థానం అనేక రికార్డులతో నిండి ఉంది. గుజరాత్‌లో నాలుగు సార్లు అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి ఎక్కువకాలం సీఎంగా పనిచేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు. స్వతంత్ర భారతదేశంలో జన్మించిన తొలి ప్రధానిగా కూడా ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. అంతేకాకుండా రెండు పూర్తి పదవీకాలాలను విజయవంతంగా పూర్తి చేసిన ఏకైక కాంగ్రెసేతర ప్రధానిగా నిలిచారు. ప్రస్తుతం వరుసగా మూడోసారి ప్రధానిగా కొనసాగుతున్నారు. వరుసగా మూడు సార్లు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆయన నాయకత్వం మరింత బలపడింది. 2014, 2019, 2024 ఎన్నికల్లో పార్టీని విజయపథంలో నడిపించారు. ఈ క్రమంలో ఇందిరాగాంధీ రికార్డును అధిగమించి, వరుసగా ఎక్కువకాలం ప్రధానిగా కొనసాగిన రెండో నాయకుడిగా నిలిచారు. మొత్తంగా మోదీ సాధించిన ఈ 8,931 రోజుల ప్రస్థానం ఆయన రాజకీయ దృఢసంకల్పం, సేవా దృక్పథానికి ప్రతీకగా నిలిచింది. దేశాన్ని 'వికసిత్ భారత్' దిశగా తీసుకెళ్లే నాయకుడిగా ఆయన పాత్రపై అధికారపక్షం విశ్వాసం వ్యక్తం చేస్తుండగా, భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సాధించే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## గల్ఫ్ ప్రయాణికులకు గమనిక.. నేడు 30 విమానాలు నడుపుతున్న ఎయిర్ ఇండియా




పశ్చిమాసియాలోని పలు మార్గాల్లో విమాన సర్వీసులను పరిమితం చేసినప్పటికీ, నేడు (23న) మొత్తం 30 షెడ్యూల్డ్, నాన్-షెడ్యూల్డ్ విమానాలను నడపనున్నట్లు ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రకటించాయి. ఈ మేరకు ఆ సంస్థలు ఒక అధికారిక ప్రకటన విడుదల చేశాయి. భారత్, సౌదీ అరేబియాలోని జెడ్డా మధ్య మొత్తం 10 విమానాలు యథావిధిగా నడుస్తాయి. ఢిల్లీ, ముంబైల నుంచి ఎయిర్ ఇండియా ఒక్కో రిటర్న్ సర్వీసును ఆపరేట్ చేస్తుండగా, బెంగళూరు, కోజికోడ్, మంగళూరు నుంచి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానాలు నడుస్తాయి. వీటితో పాటు మస్కట్‌కు 4, రియాద్‌కు 4 షెడ్యూల్డ్ విమానాలను నడపనున్నట్లు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ తెలిపింది. షెడ్యూల్డ్ సర్వీసులతో పాటు, యూఏఈ, సౌదీ అరేబియాలకు 12 ప్రత్యేక విమానాలను కూడా నడుపుతున్నట్లు ఎయిర్ ఇండియా గ్రూప్ వెల్లడించింది. భారత, స్థానిక అధికారుల నుంచి అవసరమైన అనుమతులు పొందిన తర్వాతే ఈ విమానాలను ఆపరేట్ చేస్తున్నామని పేర్కొంది. ఈ ప్రత్యేక సర్వీసుల ద్వారా దుబాయ్, అబుదాబి, షార్జాలకు ప్రయాణించవచ్చు. అయితే, యూఏఈలోని రస్ అల్ ఖైమా, అల్ ఐన్, ఒమన్‌లోని సలాలా, సౌదీలోని దమామ్, బహ్రెయిన్, దోహా, కువైట్, టెల్ అవీవ్‌లకు ఎలాంటి షెడ్యూల్ లేదా ప్రత్యేక విమానాలు ఉండవని స్పష్టం చేసింది. ఉత్తర అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియా వంటి ఇతర ప్రాంతాలకు వెళ్లే విమానాలు మాత్రం షెడ్యూల్ ప్రకారమే నడుస్తాయని తెలిపింది. తాత్కాలికంగా సేవలు నిలిచిపోయిన మార్గాల్లో టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులు ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండా తమ ప్రయాణాన్ని రీ-బుక్ చేసుకోవచ్చని లేదా పూర్తి రీఫండ్ పొందవచ్చని ఎయిర్ ఇండియా సూచించింది. సహాయం కోసం తమ వెబ్‌సైట్ లేదా కస్టమర్ సపోర్ట్ సెంటర్లను సంప్రదించాలని కోరింది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులు వాట్సాప్ ద్వారా కూడా రీ-బుకింగ్ చేసుకునే సౌకర్యం కల్పించింది.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గుడ్ న్యూస్.. ఇక ప్రతి వారం బిల్లులు



తెలంగాణలో పేదల సొంతింటి కలను నెరవేర్చే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శుభవార్త అందించారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి బిల్లులను ఇకపై ప్రతీ వారం మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ నిర్ణయంతో నిర్మాణ పనుల్లో జాప్యం తొలగిపోయి, ఇళ్ల నిర్మాణం వేగవంతం కానుందని లబ్ధిదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మీడియాతో మాట్లాడిన భట్టి విక్రమార్క.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వీలైనంత త్వరగా తమ ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు. బిల్లుల చెల్లింపు బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని, ప్రతి వారం నిధులు విడుదలయ్యేలా చూస్తామని భరోసా ఇచ్చారు. గతంలో ఈ పథకం ప్రారంభమైనప్పుడు వారానికోసారి బిల్లులు ఇచ్చినా, ఆ తర్వాత ఆర్థిక కారణాలతో నిలిచిపోయిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు ఆ ప్రక్రియను పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో ఏ ఒక్క పేద కుటుంబం కూడా ఇల్లు లేకుండా ఉండకూడదన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బడ్జెట్‌పై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న విమర్శలను భట్టి విక్రమార్క తిప్పికొట్టారు. ప్రజల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటుంటే, ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించేందుకు రూ.5 లక్షల ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. అలాగే, ఇప్పటివరకు ఉన్న పరిమితులను తొలగించి, నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివే ప్రతి విద్యార్థికి మధ్యాహ్న భోజన పథకాన్ని వర్తింపజేస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇప్పటికే కొన్ని ఇళ్ల నిర్మాణం పూర్తికాగా, మరికొన్ని వివిధ దశల్లో ఉన్నాయి. ఏప్రిల్ నుంచి రెండో విడత ఇళ్ల మంజూరు ప్రక్రియను ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. హైదరాబాద్‌తో సహా ఇతర పట్టణ ప్రాంతాల్లో కూడా అర్హులను ఎంపిక చేయనున్నారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. తాజాగా బిల్లుల చెల్లింపుపై భట్టి ఇచ్చిన హామీతో ఇళ్ల నిర్మాణంలో మరింత వేగం పుంజుకోనుంది.



## మంచి నాయకుని కోల్పోయాము

## ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు భూక్యా గోవింద్ నాయక్.

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 22ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ రాయికల్ మండల అధ్యక్షులు గుగ్లవత్ చిరంజీవి అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏఐబిఎస్ఎస్ ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు భూక్యా గోవింద్ నాయక్ మాట్లాడుతూ గుగ్లవత్ చిరంజీవి బంజారా సమాజ అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఆయన ఆకస్మిక మరణం సంఘానికి తీరని లోటని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిజియుయస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు, ఏఐబిఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రమేష్ నాయక్, సర్పంచ్ గుగ్లవత్ రాజేందర్ నాయక్, మలోత్ తిరుపతి నాయక్ , సురేందర్ నాయక్, భూక్యా శంకర్ నాయక్ ,బానోత్ ప్రకాష్ నాయక్, అంబాజీ నాయక్ ,భుక్య సుమన్ నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొని చిరంజీవి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.



## చవితి పర్వదినంపురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి మార్చి 22

ఆదివారం భానువాసరే ఫాల్గుణ మాసం శుక్ల పక్షం చవితి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం సూర్య భగవానుని విశిష్టత :ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. .ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమ్మత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది. తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, మేనేజింగ్ ట్రస్టీ గట్టు రాజేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, సహాయ కోశాధికారి గోపి, పెద్ది శ్రీనివాస్, చెన్నూరి శ్రీధర్, నాగేశ్వర్, సిరిపురం గోపి, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## అకన్ పల్లి గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు...

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ జ్యోతి కుమార్ నాయక్

మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి మార్చి 22..

మహేశ్వరం మండలం , అకన్ పల్లి గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు. 1వార్డు సీసీ రోడ్ పనులు పూర్తి చేసుకోని.ఈరోజు 2 వార్డులో సిసి రోడ్ పనులు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా. వార్డ్ సభ్యుడు. ఎర్ర.శ్రీకాంత్. మాట్లాడుతూ ఆకన్ పల్లి గ్రామం లో సర్పంచ్ జ్యోతి కుమార్ నాయక్. అభివృదే లక్ష్యం గా పనిచేస్తున్నారు అని చెప్పారు , ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ ఆయిల కవిత, వార్డు సభ్యులు బి.నరసింహం, సంతోష్, దేవేందర్, రాజు, శంకరయ్య, రమేష్, గోతికే చంద్ర శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంద వార్డు సభ్యులు ఎర్ర శ్రీకాంత్. గారు మా 2 వార్డులో సీసీ రోడ్ వేసినందుకు ఎంతో సంతోషం గా ఉంది అన్నారు...




## మైతాపూర్ లో ఘనంగా మల్లన్న స్వామి కల్యాణం, భోనాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 22జగిత్యాల జిల్లా రాయికల్ మండలశీ మైతాపూర్ గ్రామము లో యాదవ సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో ని మల్లన్న స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, పెద్దయెత్తున గ్రామస్తులు, యాదవ సంఘం కుల పెద్దలు సమక్షంలో స్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలోని మహిళలు పెద్దఎత్తున మల్లన్న స్వామి కి భోనాలు యాదవ సంఘం వారు ప్రతి ఇంటి ఇంటికి ఒక్కరూ భోణశీ ఎత్తుకొని ఒక్క పొద్దు తోని మల్లన్న స్వామి వారికి ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించారు. మల్లన్న సన్నిధిలో అగ్ని గుండం ఏర్పాటు చేసి ఈ అగ్ని గుండం ద్వారా భక్తులు అధిక సంఖ్యలో అగ్ని గుండం లో ఛాలా సంతోషంగా అటు ఇటు నడవడం ద్వారా సంతోషంతో భక్తులు హర్ష ద్వాణలు చేశారు. కల్యాణం లో గ్రామస్తులు అందరికీ యాదవ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారికి హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారికి హనుమాన్ భక్తులు అధ్వర్యంలో యాదవ సంఘం అధ్యక్షులు బుస గంగా మల్లయ్య నివేదనం అన్న ప్రసాధశీ నివేదించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బుస గంగ మల్లయ్య, సంగ మల్లయ్య, వంగ మల్లయ్య, నాగుల రాజేందర్, గంగుల చిన్న గంగారాం, నాగుల గంగయ్య, మహేష్, యాదవ సంఘం సభ్యులు, గ్రామస్తులు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

# శ్రీరాంనగర్ కాలనీ దేవాలయ నిర్మాణానికి

# 50, వేల రూపాయల విరాళం అందజేసిన జక్కిడి రఘువీర్ రెడ్డి

ఎల్బీనగర్ 22 మార్చి లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని హయత్ నగర్ ప్రాంతం శ్రీరామ్ నగర్ కాలనీలో నిర్మితమవుతున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయ నిర్మాణానికి జక్కిడి రఘువీర్ రెడ్డి 50 వేల రూపాయలు విరాళం అందజేశారు. కాలనీ వాసులకు ఇచ్చిన మాట ప్రకారం మా జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున 50, వేల రూపాయలు (అక్షరాల యాభై వేలు) విరాళంగా ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించినట్లు జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జెక్కిడి రఘువీర్ రెడ్డి తెలిపారు.ఆధ్యాత్మిక సేవను పరమోన్నత ధర్మంగా భావిస్తూ మా జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున ఇలాంటి సేవా కార్యక్రమాలు కొన సాగించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భగవంతుడి దయ కటాక్షాలు అందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు శ్రీనివాస్ రెడ్డి, నాగార్జున రెడ్డి, మహేష్ రెడ్డి, రాజు, కేశవ్, ఉమా మహేశ్వర్ రావు, సూర్కంటి మధుసూదన్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రాచకొండ లో 13వ శతాబ్దంలో నిర్మితమైన వీరభద్ర ఆలయంలో పూజలు

**చారిత్రక ప్రాధాన్యం ఉన్న ఈ ఆలయం అభివృద్ధికి కృషి చేయాలి - డాక్టర్ బిక్షపతి**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం చారిత్రాత్మకమైన రాచకొండలో 13వ శతాబ్దంలో నిర్మితమైన శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించారు. అభిషేకం చేశారు. వీరశైవుల ఆరాధ్య దైవమైన వీరభద్రుడికి తెలంగాణ రాష్ట్రంలోని కురవి, కొత్తకొండ, బొంతపల్లి, మంచిరేవుల ప్రాంతాలతో పాటు రాచకొండలో ఆలయం నిర్మాణం అవడం విశేషమని, 700 ఏళ్ల క్రితం నాటి చారిత్రక ప్రాధాన్యం ఉన్న ఈ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఈ ఉత్సవంలో పాల్గొన్న వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ప్రతినిధులు నిర్ణయించారు. ఈ సంఘం గౌరవ అధ్యక్షుడు ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ బిక్షపతి ఆధ్వర్యంలో కుటుంబాలతో సహా ఈ పూజలో పాల్గొని ఆలయ పరిసరాల్లో వనభోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. రాచకొండను సందర్శించి వీరభద్రాలయం అభివృద్ధికి కృషి చేయాలని నిర్ణయించినందుకు వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ బిక్షపతిని, సంఘం ప్రతినిధులను రాచప్ప సమితి గౌరవ అధ్యక్షుడు కడారి అంజిరెడ్డి, కే. రవీందర్ రెడ్డి, "బ్రీత్" ఆశ్రమం మేనేజర్ ఎండి సలాం ఆజాద్ సన్మానించారు.

# భక్తకోటి ఇష్టదైవం లక్ష్మీనరసింహస్వామి దర్శనం మరింత సులభతరం

**ఏప్రిల్ మొదటి వారంలో ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా పనుల ప్రారంభం**

**ఎంఎంటిఎస్ ప్రారంభంతో రియల్ ఎస్టేట్ పరుగులు పెట్టే అవకాశం**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి ఎంఎంటిఎస్ ప్రాజెక్టు పనులు త్వరలో పట్టాలెక్కలున్నాయి ఏప్రిల్ మొదటి వారంలో ప్రధాని నరేంద్ర మోడీ లాంఛనంగా ప్రారంభించనున్నారు. ప్రస్తుతం ఆర్టీసీ బస్సుల్లో సొంత వాహనాల్లో ప్రతిరోజు వేలాదిమంది భక్తులు యాదాద్రి దర్శనానికి వెళ్తున్నారు. ఎం ఎం టి ఎస్ అందుబాటులోకి వస్తే లింగంపల్లి నుంచి నేరుగా యాదాద్రి కి వెళ్లొచ్చు ఉదానగర్ నుంచి సికింద్రాబాద్ మీదిగా చేరుకోవచ్చు మేడ్చల్ నుంచి యాదాద్రి కి సులభంగా రాకపోకలు సాగించవచ్చు




**ఎంఎంటిఎస్ అభివృద్ధితో రియల్ ఎస్టేట్ పరుగులు**

యాదాద్రి కి ఎంఎంటిఎస్ అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ పరుగులు పెట్టే అవకాశం ఉంది. అప్పట్లో ఈ ప్రాజెక్టును ప్రతిపాదించిన సమయంలోనే ఒక్కసారిగా భూములు ధరలకు రెక్కలు వచ్చాయి ప్రస్తుతం పట్టాలెక్కిస్తున్న దృశ్య ఇక నుంచి డిమాండ్ పెరుగుచని అంచనా ప్రయాణికుల రద్దీ డిమాండ్ మేరకు వ్యాపార కార్యకలాపాలు కూడా పెరిగే అవకాశం ఉంది అంటున్నారు

# భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా పీజేఆర్ స్టేడియంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న..

**బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్..**

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : ఈరోజు స్వాతంత్ర సమరయోధులు, దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా స్టీఫెన్ వారి సన్నిహితుల ఆధ్వర్యంలో పీజేఆర్ స్టేడియంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు భగత్ సింగ్ గారి వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించిన నిర్వాహకులను అభినందిస్తూ దేశం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ గారి వర్ధంతి ఇంత ఘనంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని, భగత్ సింగ్ గారి లాంటి వారు చేసిన ప్రాణ త్యాగల ఫలితమే ఈరోజు మనం ఆస్వాదిస్తున్న స్వాతంత్రం అని అన్నారు, ఆయన జీవితం మన ప్రధాని మోదీ కి ,మాలాంటి ఎంతో మంది నాయకులకు స్ఫూర్తి అని, మనం కూడా ఆయన స్ఫూర్తి తో దేశం కోసం దేశా అభివృద్ధి కోసం మనం కూడా ఎంతో కొంత మన బాధ్యతలను నిర్వహించాలన్నారు. ఈరోజు రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేసి, సంవత్సరంలో కనీసం ఒకటి రెండు సార్లైన బ్లడ్ డొనేట్ చేయాలని దీని వలన కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి మనం కూడా చాలా ఆరోగ్యంగా ఉంటామన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అర్జున్, స్టీఫెన్, ప్రభాకర్, శివ, బంటి, మరియు వారి సన్నిహితులు పాల్గొన్నారు.




# ఘనంగా లోకతంత్ర న్యాయ వ్యవస్థ బలోపేతంపై ఎస్సీబీఏ జాతీయ సదస్సు 2026

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 22:



దేశవ్యాప్తంగా ఉన్న న్యాయవాదులు, న్యాయమూర్తులు, విద్యావేత్తలు, విధాన నిపుణుల విశిష్ట సమక్షంలో 1వ ఎస్సీబీఏ జాతీయ సదస్సు జీఔ మీృతీతీఱశీ ూతీవర్ఱస్త్రవ +శీశ్రీటంష్ట్రఱతీవ =వంశీతీ లో ఘనంగా నిర్వహించబడింది."న్యాయ పరిపాలన పునరాలోచన: లోకతంత్ర న్యాయం కోసం సంస్థల బలోపేతం" అనే ప్రధాన అంశంతో జరిగిన ఈ సదస్సు న్యాయ సంస్కరణలు, సంస్థల బలోపేతం, న్యాయానికి సులభ ప్రాప్యత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో న్యాయ వృత్తి పాత్రపై సవివర చర్చలకు వేదికగా నిలిచింది.ప్రముఖ వక్తలు వివాద పరిష్కారానికి మధ్యవర్తిత్వ విధానం ప్రాధాన్యతను, న్యాయస్థానాల ఆధునీకరణలో సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్రను వివరించారు. న్యాయ వ్యవస్థ సమర్థత, పారదర్శకత, ప్రజలకు సులభ ప్రాప్యత పెంపు కోసం విధానపరమైన సంస్కరణల అవసరాన్ని ప్రస్తావించారు. అలాగే న్యాయవాద సంఘాలు, న్యాయ వ్యవస్థ మరియు ఇతర భాగస్వాముల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు.ఈ సందర్భంగా మహిళా న్యాయవాదులు, యువ న్యాయ నిపుణుల పెరుగుతున్న పాత్రను గుర్తిస్తూ నాయకత్వ స్థాయిల్లో సమగ్ర భాగస్వామ్యాన్ని ప్రోత్సహించారు.సదస్సు ముగింపులో న్యాయ వ్యవస్థలో ఉత్తమతను ప్రోత్సహిస్తూ, రాజ్యాంగ విలువలను కాపాడి లోకతంత్ర న్యాయ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని తీర్మానించినట్లు సుప్రీంకోర్టు న్యాయవాది అడ్వకేట్ అన్నపూర్ణ నిమ్మశెట్టి తెలిపారు.




# మన దేవుళ్లతో స్పానిష్ కంపెనీ బిజినెస్



అమెరికాలో వీళ్లకు భలే గిరాకీ కూడా!



శుక్లాంబరధరం విష్ణుం.. ముద్దొచ్చే బొజ్జ గణపతి. కౌసల్య సుప్రజారామ.. నిలువెత్తు వేంకటేశ్వరుడు. తల్లీనిన్ను దలంచి.. చిరునవ్వుల సరస్వతీదేవి. వందే వందారు మందారం ఇందిరానంద కందలమ్..సిరులతల్లి లక్ష్మీదేవి. నాగేంద్రహారాయ త్రిలోచనాయ.. శివాత్మకమైన మహా లింగం. అంతేనా.. తథాగత బుద్ధుడు, కరుణామయుడైన క్రీస్తు, ప్రేమైక జీవులు రాధాకృష్ణులు.. ఇలా అనేకానేక రూపాలు మనల్ని ఆధ్యాత్మిక జగత్తువైపు లాక్కెళ్తాయి. దేనికదే అపురూపం. ప్రతి బొమ్మలోనూ జీవకళ, అంతులేని వింత కాంతి. వీటిని తయారుచేసింది ఏ భారతీయ సంస్థో కాదు. స్పానిష్ లగ్జరీ పోర్స్‌లిన్ బ్రాండ్.. లాడ్రో! స్పెయిన్ నుంచి వచ్చి మరీ మన దేవతల విగ్రహాలను విక్రయించడం వెనుక లాడ్రోకు పెద్ద వ్యూహమే ఉంది. ఇప్పటికే, లాడ్రో వ్యాపారంలో పదకొండు శాతం భారత్ నుంచే జరుగుతున్నది. ఆ వాటా ఇంకొంత పెంచాలన్నది ఆలోచన. పాశ్చాత్య శిల్పాలు, గృహాలంకరణ వస్తువులు కూడా విక్రయిస్తున్నా.. 'స్పిరిట్ ఆఫ్ ఇండియా' కలెక్షన్‌లో భాగమైన దేవతా మూర్తులకే గిరాకీ ఎక్కువ. వీటి ధరలు ఎనిమిదివేల రూపాయల నుంచి రెండున్నర కోట్ల వరకూ ఉంటాయి. ఈ మధ్యే లిమిటెడ్ ఎడిషన్‌గా తీసుకొచ్చిన 'కృష్ణార్జున–గీతా సందేశం' విగ్రహాలు శరవేగంగా అమ్ముడవుతున్నాయి. ధర అక్షరాలా ముప్పై తొమ్మిది లక్షలు. కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి విగ్రహానికి లభిస్తున్న ఆదరణ ఆ విదేశీ సంస్థను ఆశ్చర్యానికి గురిచేసింది. దీంతో ధరను రూ. పద్దెనిమిదిన్నర లక్షల నుంచి అమాంతం ముప్పై లక్షలకు పెంచేశారు. ఆన్‌లైన్ విక్రయాలు కూడా గణనీయంగా పెరిగాయని చెబుతున్నారు తయారీదారులు. ఈ మధ్యే లాడ్రో ఢిల్లీలో సువిశాలమైన షోరూమ్‌ను ప్రారంభించింది. 'భారత్‌లో విస్తరించాలనే ప్రయత్నంలో ఇది తొలి అడుగు' అంటారు ఆ సంస్థ సీఈవో అనా రోడ్రిగ్స్. భారతీయ సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతున్నది. ఆ అవగాహన వల్లే కావచ్చు.. స్పిరిట్ ఆఫ్ ఇండియా కలెక్షన్‌కు ఇక్కడి కంటే అమెరికాలోనే గిరాకీ ఎక్కువ' అంటారు ఆమె.





# క్షణాల్లో బనానాతో బర్ఫీ..

**తయారీ విధానమిలా:**

ఒక పాత్రలో కొబ్బరి కోరు, బెల్లం తురుము, పాలు పోసుకుని.. సిమ్ ఫ్లేమ్‌లో స్టవ్ మీద పెట్టుకుని గరిటెతో కలుపుతూండాలి. కాస్త దగ్గర పడుతున్న సమయంలో నెయ్యి, అరటిపండు గుజ్జు, మిల్క్ పౌడర్, ఏలకుల పొడి వేసి గరిటెతో తిప్పుతూండాలి. మిశ్రమం మొత్తం దగ్గర పడగానే.. ఒక బౌల్లోకి తీసుకుని జీడిపప్పు, బాదం ముక్కలతో గార్నిష్ చేసి మూడు నాలుగు గంటల పాటు ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. అనంతరం కావలసిన షేప్‌లో ముక్కలుగా కట్ చేసుకుని సర్వ్ చేసుకోవాలి.

## బనానా జాంగ్రీ బర్ఫీ తయారీకి కావల్సినవి


**అరటిపండ్లు - 3 (చిన్న చిన్న ముక్కలుగా తరిగి మిక్సీ పట్టుకోవాలి)**

**కొబ్బరి కోరు - ఒకటిన్నర కప్పులు, నెయ్యి - 3 టేబుల్ స్పూన్లు,**

**మిల్క్ పౌడర్ - 1 కప్పు, బెల్లం తురుము (జాంగ్రీ) - ముప్పావు కప్పు,**

**ఏలకుల పొడి - అర టీ స్పూన్ (అభిరుచిని బట్టి),**

# అతిగా ఆలోచిస్తున్నారా?



**మిత్ర ఒక ప్రముఖ ఎంఎన్‌సీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. తన పనితీరుతో రెండేళ్లలోనే టీమ్ లీడర్‌గా, నాలుగేళ్లలో ప్రాజెక్ట్ మేనేజర్‌గా ఎదిగాడు. ఆ తర్వాతే అసలు సమస్య మొదలైంది. ప్రతి ప్రాజెక్ట్ గురించీ ఒకటికి పదిసార్లు ఆలోచించేవాడు. పదే పదే మీటింగ్‌లు పెట్టేవాడు. కానీ ఏ నిర్ణయమూ తీసుకునేవాడు కాదు. దాంతో ప్రాజెక్టులు ఆలస్యమయ్యేవి. దీంతో మేనేజ్‌మెంట్ అతని పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేయసాగింది. ఆలోచనల నుంచి తప్పించుకోవాలని ఎంత ప్రయత్నించినా మిత్రకు సాధ్యం కావడంలేదు. ఆఖరుకు కాఫీ తాగాలా, టీ తాగాలా అనే విషయం మీద కూడా అతిగా ఆలోచించడం అతనికే చిరాకు కలిగిస్తోంది.**

# చిటికెలో గోధుమ బిస్కట్స్.

గోధుమ బిస్కట్స్ తయారీకి కావలసినవి: గోధుమ పిండి– 2 కప్పులు పంచదార పొడి – ముప్పావు కప్పు పైనే(అభిరుచిని బట్టి పెంచుకోవచ్చు), ఉప్పు – కొద్దిగా, కుకింగ్ సోడా – చిటికెడు పుచ్చగింజలు – 1 టీ స్పూన్ సోంపు – 1 టీ స్పూన్ నువ్వులు – 2 టీ స్పూన్లు, నెయ్యి, నీళ్లు – పావు కప్పు చొప్పున నూనె – డీప్ ఫ్రైకి సరిపడా

తయారీ విధానమిలా: ముందుగా ఒక బౌల్లో గోధుమ పిండి, పంచదార పొడి, ఉప్పు, కుకింగ్ సోడా వేసుకుని బాగా కలుపుకోవాలి. అందులో పుచ్చగింజలు, సోంపు, నువ్వులు, నెయ్యి, నీళ్లు పోసుకుని బాగా కలిపి ముద్దలా చేసుకోవాలి. ఆ ముద్దను 15 నిమిషాల పాటు మూతపెట్టి పక్కన పెట్టుకోవాలి. అనంతరం ఆ మిశ్రమాన్ని మరోసారి బాగా మెత్తగా చేత్తో కలిపి.. చిన్న చిన్న బిస్కట్స్‌లా చేసుకుని.. నూనెలో దోరగా వేయించుకోవాలి.



